
# మనం









## కృష్ణా / గుంటూరు

ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు



మంగళవారం | 15 | జూలై | 2025 | పేజీలు:5


## నిత్య అన్నదానానికి విరాళాలు అందించిన భక్తులు



**విజయవాడ పశ్చిమ, జూలై 14 (మనం న్యూస్):** కానూరు తాడిగడప మున్సిపాలిటీ కి చెందిన కరిపినేని శివరామకృష్ణారావు వారి కుటుంబీకులు కరిపినేని నాగేశ్వరరావు రూ. 1 లక్షా 11 వేల 116లు, నవీన్ కుమార్ ఘట్టమనేని వారి తల్లిదండ్రులు ఘట్టమనేని రాజగోపాల్ , రుసూద్ర పేరున రూ. 1 లక్షా 20 వేలను అమ్మవారి నిత్య అన్నదాన పథకానికి విరాళంగా కార్యనిర్వహణాధికారి చేతికి అందించారు.

తలకాయలను తొక్కించే రాక్షస నేత జగన్

వెస్సార్సీపీ పార్టీ పేరును రప్పా రప్పా పార్టీగా మార్చుకోవాలి

ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పిన బుద్ధి రావట్లే

అల జడులను సృష్టిస్తున్న వైకాపాకు మరోమారు గుణపాఠం చెప్పాలి

మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజం

-విజయవాడ తూర్పు , మనం న్యూస్



# తలరాతను మార్చే నేత చంద్రన్న

వివరాలు మెయిన్‌లో...

2లో

ప్రేమ అంటూ వెంటపడ్డాడు

నాలుగేళ్లు ప్రేమాయణం సాగించాడు

తీరా పెళ్లి అనగానే నిరాకరించాడు

తీవ్ర మనస్థాపానికి గురైన బలవన్మరణానికి యత్నం

కృష్ణా జిల్లా కనుమూరులో ఘటన





# నమ్మించి నట్టేట ముంచాడు

-పామర్రు, మనం న్యూస్

## దుర్గమ్మ సేవలో చాగంటి

ప్రముఖ ఆధ్యాత్మిక పురాణ ప్రవచనాకర్త, ప్రభుత్వ సలహాదారులు చాగంటి కోటేశ్వరరావు క్యాబినెట్ హోదాలో సోమవారం అమ్మవారి దర్శనం కోసం ఆలయానికి చేరుకున్నారు. కార్యనిర్వాహణాధికారి శీనా నాయక్ ఆయనకు ఘన స్వాగతం పలికి, అన్ని ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కోసం ఏర్పాటు చేసి అనంతరం అమ్మవారి చిత్రపటం, అమ్మవారి ప్రసాదములు ఇచ్చి, వేద ఆశీర్వచనం చేయించారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించేందుకు చాగంటి కోటేశ్వరరావుకు ప్రభుత్వం సలహాదారు పదవి ఇచ్చి గౌరవించింది.



-విజయవాడ పశ్చిమ, మనం న్యూస్

## విజయవాడలో విశ్రాంత ఇంజనీర్ రామారావు హత్య కేసులో నిందితుల అరెస్ట్

**విజయవాడ సెంట్రల్, జూలై 14 (మనం న్యూస్):** విజయవాడలోని గుణదల ఏరియాలో ఇటీవల పనిమనిషి యజమానిని హత్యకేసును పోలీసులు చేదించారు. కేవలం డబ్బు కోసమే రామారావును హత్య చేసినట్లు విజయవాడ సెంట్రల్ ఎసిపి దామోదర్ తేల్చి చెప్పారు. నిందితులు ఇద్దరిని మీడియా ఎదుట పోలీసులు హాజరు పరిచారు. ఈ సందర్బంగా ఎసిపి దామోదర్ మాట్లాడుతూ మంగా అలియాస్ అనూష రామారావు నివాసంలో కేర్ టేకర్గా చేరిందన్నారు. డబ్బు కోసమే రామారావును హత్య చేసిందని తెలిపారు. ఖమ్మం జిల్లాకు చెందిన వేమిరెడ్డి ఉపేందర్ రెడ్డితో పరిచయం ఏర్పడి ఆ తరువాత పెళ్లి చేసుకున్నారని పేర్కొన్నారు. మంగా, ఉపేందర్ రెడ్డిలు కలిసి రామారావు కళ్ళల్లో కారం చల్లి, దిండుతో అదిమి చంపేశారని తెలిపారు. రామారావును హత్య చేసిన అనంతరం బీరువాలో ఉన్న డబ్బు, హ్యాండ్ బాగ్ తీసుకొని పారిపోయారని అన్నారు. మంగకు గతంలో రెండు పెళ్లిళ్లు అయ్యాయని, మొదట భర్తకు పిల్లలు పుట్టారని అన్నారు. మోజో యాప్లో పరిచయంతో ఉపేందర్ రెడ్డిని పెళ్లి చేసుకుందని అన్నారు. గతంలో వీరిపై ఎలాంటి కేసులు లేవని స్పష్టం చేశారు.

## సర్పంచ్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



**పామర్రు, జూలై 14 (మనం న్యూస్):** నిమ్మకూరు గ్రామ సర్పంచ్ పడమట దుర్గ శ్రీనివాసరావు 8 సంవత్సరాల కుమారుడు తోట్లవల్లూరు మండలం రొయ్యూరు గ్రామంలో తప్పిపోగా, వారి కుటుంబ సభ్యులను సోమవారం పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పరామర్శించి, జిల్లా అధికారులతో మాట్లాడి త్వరగా బాబుని వెతికి తల్లిదండ్రులకు అప్పగించాలని ఆయన చెప్పారు. వారితో పాటు రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, కృష్ణా జిల్లా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, మండల పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరాం, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ స్ప్రే డ్రోన్లను ప్రారంభించిన ఎమ్మెల్యే



**జగ్గయ్యపేట, జులై 14 మనం న్యూస్:** రైతు పడే కష్టం తగ్గించేందుకు వ్యవసాయంలో సాంకేతికతను రైతుకు చేరువ చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకు వస్తున్న కిసాన్ డ్రోన్స్ పథకం ఒక విప్లవాత్మకమైన మార్గమని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ అన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని నందిగామ మండలం, సోమవరం గ్రామంలో కిస్సాన్ డ్రోన్స్ పథకంలో భాగంగా రైతు సంఘానికి 80% సబ్సిడీతో వ్యవసాయ శాఖ అధికారులు అత్యాధునిక స్ప్రే డ్రోన్ ల ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొని కొబ్బరికాయ కొట్టి స్ప్రే డ్రోన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ రైతు కష్టపడే కష్టం, ఆర్థికభారం తగ్గించడానికి, వ్యవసాయంలో సాంకేతికతను రైతుకు చేరువ చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తీసుకువస్తున్న ఈ కిసాన్ డ్రోన్స్ పథకం ఒక విప్లవాత్మక మార్పు అని 80% సబ్సిడీతో ఇచ్చే ఈ అత్యాధునిక స్ప్రే డ్రోన్లు రైతులకు సమయం, నీరు, మందులు మరియు శ్రమను ఆదా చేస్తాయి అని ఎమ్మెల్యే రాజగోపాల్ అన్నారు. మన జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని సాంకేతిక వ్యవసాయానికి అడ్డాగా మార్చే దిశగా ప్రతి రైతుకి ఇది ఎంతో ఉపయోగ పడుతుందనీ. రైతు ధనమే దేశ ధనం అని నమ్మే తెలుగుదేశం పార్టీ రైతుల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తూనే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ పై పోలీస్‌స్టేషన్‌లో టీడీపీ నేతల ఫిర్యాదు



**నందిగామ టౌన్, జూలై 14 (మనం న్యూస్):** నందిగామ పట్టణంలోని కాకాని నగర్లో ఉన్న ఎమ్మెల్యే కార్యాలయం నుండి టీడీపీ పట్టణ, మండల అధ్యక్షులు, మున్సిపల్ చైర్పర్సన్, ఇతర నాయకులు సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించారు. ఆదివారం నాడు వైఎస్సార్సీపీ సమావేశంలో ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ అహంకారంతో, అజ్ఞానంతో చేసిన అప్రజాస్వామిక వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా రైయ్యి రైయ్యిమని ముందుకు దూసుకెళ్తుంటే, నిన్నటి ఎన్నికల్లో కేవలం 11 స్థానాలకే పరిమితమై ప్రజలచే ఘోరంగా తిరస్కరించబడిన వైఎస్సార్సీపీ నాయకులు తమ అస్తిత్వాన్ని కాపాడుకోవడం కోసం ఇలాంటి అర్థరహితంగా సంచలనం కోసం వ్యాఖ్యలు చేయడం దురదృష్టకర నందిగామలో మొండితోక సోదరులు మన రాష్ట్రానికి రాజధాని ఏది అని అడిగిన ప్రజలను రప్ప రప్ప అని తల మీద బాదినందుకే స్థానిక ప్రజలు వారిని ఘోరంగా ఓడించారని అన్నారు. ఈ విషయాన్ని మర్చిపోయి ఇలా మాట్లాడటం వారి అజ్ఞానాన్ని తెలియజేస్తుందన్నారు. ప్రజలు ప్రజాస్వామ్యంలో అభివృద్ధి, సంక్షేమాలను కోరుకుంటారు తప్ప 'రప్ప రప్ప నరికే' వారిని కాదని గ్రహించాలన్నారు. ఇలాంటి వ్యాఖ్యలతో ఈసారి ఎన్నికల్లో పోటీ చేసే కనీస అర్హతను కూడా కోల్పోతారని హెచ్చరించారు. మీడియా సమావేశం అనంతరం నిన్నటి అప్రజాస్వామిక వ్యాఖ్యలపై టీడీపీ నాయకులంతా కలిసి స్థానిక పోలీస్ స్టేషన్లో ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ పై ఫిర్యాదు చేశారు. సమాజంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే, భయాందోళనలు సృష్టించే వ్యాఖ్యలు చేసే వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# నమ్మించి, నట్టేట ముంచిన ప్రియుడు

మొదటి పేజీ తరువాయి...



ప్రేమికుడు పెళ్లికి నిరాకరించాడన్న మనస్తాపానికి గురయిన యువతి ఆత్మ హత్యయత్నానికి పాల్పడింది. కృష్ణా జిల్లా పామర్రు మండలం కనుమూరుకు గ్రామానికి చెందిన యువతీ యువకులు గౌతమ్, శాంతి స్వరూప లు గత నాలుగేళ్లుగా ఒకరంటే ఒకరు ఇష్టంగా ప్రేమించుకున్నారని యువతి తల్లిదండ్రులు చెబుతున్నారు. అయితే నాలుగేళ్ళ ప్రేమ పేరుతో చెట్టా పట్టాలేసుకుని తిరిగిన తరువాత ప్రియుడు గౌతమ్ తనను పెళ్లి చేసుకోవడానికి నిరాకరించడంతో తీవ్ర మనస్తాపానికి గురయిన శాంతి స్వరూప విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హుటా హుటిన గుడివాడ ప్రభుత్వాసుపత్రికి యువతిని తరలించారు. వైద్యులు చికిత్స అందించడంతో ఆమె ప్రాణాపాయ స్థితి నుండి కోలుకుంటున్నట్లు తెలుస్తోంది. అయితే యువతి కుటుంబ సభ్యులు చెబుతున్న వివరాల ప్రకారం తనను పెళ్లి చేసుకోవాలంటూ శాంతి స్వరూప తన ప్రియుడు గౌతమ్ ను ఇటీవల నిలదీయడంతో గౌతమ్ మొహం చాటేస్తున్నాడని వారు తెలిపారు. అయితే గౌతమ్ తనను మోసగించాడంటూ యువతి పోలీసులను ఆశ్రయించడంతో విషయం పెద్దల పంచాయితీకి చేరుకుంది. పెద్దల సమక్షంలో స్వరూపను పెళ్లిచేసుకోనని గౌతమ్ ఖరాఖండిగా చెప్పడంతో యువతి తీవ్ర మనస్తాపానికి గురయి విషం సేవించినట్లు వారు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో యువతి స్వరూప కు న్యాయం చేయాలంటూ కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు ప్రేమికులిద్దరూ కలిసి ఉండగా తీసుకున్న ఫోటోలను యువతి కుటుంబ సభ్యులు మీడియాకు చూపించారు.

# నేడు మున్సిపల్ కార్మికుల చలో విజయవాడ

- **ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు**




**విజయవాడ సెంట్రల్, జూలై 14 (మనం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఇంజనీరింగ్ విభాగ కార్మికులకు జిఒ నెంబర్ 36 మేరకు వేతనాలు పెంచాలని ఏడాది కాలంగా ప్రభుత్వానికి ఎన్ని మార్లు ఆందోళనలు చేసినా పురపాలక శాఖ మంత్రి నారాయణ ముఖ్యమంత్రి మంత్రి వర్గ సమావేశంలో పరిష్కరించమని ఆదేశించారని ఫైనాన్స్ శాఖతో ఆమోదం తీసుకుంటామని ప్రకటనలకే పరిమితం అయ్యాయన్నారు. ఔట్ సోర్సింగ్ పారిశుద్ధ, ఇంజనీరింగ్ కార్మికులకు ఇరువురికి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తుంటే ముఖ్యమంత్రి సుముఖంగా ఉన్నామంటూ ప్రకటనలకే పరిమితం తప్ప ఆచరణలో అందివ్వడం లేదన్నారు. గత బడ్జెట్ సమావేశాల్లోనూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి చలో విజయవాడ చేపట్టిన నాడు ఉద్యోగ కార్మికుల బకాయిల చెల్లింపుకు 5000 కోట్లు ప్రకటించి విడుదల చేసింది. ఐతే అవి ఏ ఒక్క మున్సిపల్ పర్మినెంట్ ఉద్యోగ కార్మికులకు ఒక్క డీఏ, సరెండర్ లీవుల ఎన్కాష్మెంట్, గ్రాట్యుటీ చెల్లింపు చేయలేదన్నారు. ఇలా వంచిస్తున్న ఈ కూటమి ప్రభుత్వంపై జూలై3 నుంచి 14 వరకు దశల వారీ ఆందోళనలు చేపట్టి జూలై 15న చలో విజయవాడ చేపడుతున్నామన్నారు. రేపు ఉదయం 10గంటలకు విజయవాడ ఏలూరు లాకుల సెంటర్ నుండి ర్యాలీ బయల్దేరి అలంకార్ వరకూ సాగి అక్కడ మహాధర్నా చేపడతామని కార్మికులు పెద్ద ఎత్తున కదిలి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు,అధ్యక్షులు కె.ఆర్ ఆంజనేయులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా, అధ్యక్షులు ఎస్వీఎస్ చలం, గౌరవాధ్యక్షులు జక్కి జేమ్స్, సహాయ కార్యదర్శి తుపాకుల ప్రతాప్ పాల్గొన్నారు.

# పోలీసులు అంకిత భావంతో పనిచేయాలి

- **విజయవాడ పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు**

**విజయవాడ సెంట్రల్, జూలై 14 (మనం న్యూస్):** ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్గా బాధ్యతలు స్వీకరించి ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజల భద్రతను బలోపేతం చేయడం, ప్రజలలో విశ్వాసాన్ని పెంపొందించడం, ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించి శాంతి భద్రతలను పరిరక్షించడమేలక్ష్యంగా చేసుకుని నేరాలను అరికట్టుట, ట్రాఫిక్, సైబర్ భద్రత మొదలైన కార్యక్రమాలలో సాంకేతికత ఆధారిత అనేక వినూత్న చర్యలు చేపట్టారు. ఈ సంవత్సర కాలంలో ప్రధాన చేపట్టిన కార్యక్రమాలు ఈ విధంగా ఉన్నాయి. సాంకేతిక ఆధారిత పోలీసింగ్ లోభాగంగా ఇ-పహారా ద్వారా రియల్టైమ్ బీట్ మానిటరింగ్, నేరాలను అరికట్టడం. అస్త్రం ఎఐ టూల్ ఉపయోగించి ట్రాఫిక్ సమస్యలపై డేటా విశ్లేషణ, రద్దీ నియంత్రించడం. క్లౌడ్ పేట్రోల్స్ ద్వారా డ్రోన్ సర్వైలెన్స్ నిర్వహణతో నేరస్తులను గుర్తించడం, ఎక్కడా లేనివిధంగా నగరంలోని 28 పోలీస్ స్టేషన్లకు 28 డ్రోన్లు, ఏపీ లోనే తొలిసారిగా మహిళా కానిస్టేబుల్స్కు డ్రోన్ శిక్షణనివ్వడం విజయవాడలోనే జరిగింది. వివిధ భారీ బంధోబస్తులలో ఫాల్కాన్ వాహనం ద్వారా మినీ కంట్రోల్ రూమ్ ఏర్పాటు. సి.సి.కెమెరాలు, డ్రోన్ కెమెరాల ద్వారా మానిటరింగ్ చేసి ఎప్పటికప్పుడు అధికారులకు సూచనలు చేసి దసరా, భవానిధీక్షలు, ప్రధాన మంత్రి పర్యటన, ముఖ్యమంత్రి కార్యక్రమాలు మొదలైన భారీ బంధోబస్తులను విజయవంతం చేశారు. అతి తక్కువ టైమ్ లో సాంకేతకతను ఆధారంగా చేసుకుని నేరాలను ఛేదించి చోరీ సొత్తును స్వాదీనం చేసుకుని నేరస్తులను అరెస్టు చేశారు. సైబర్ భద్రత పట్ల అవగాహనలో బాగంగా సైబర్ కమాండోలు, సైబర్ సోల్జర్లు నియామకం చేసి ప్రజలను సైబర్ సిటిజన్స్ గా తీర్చి దిద్దడం, బ్యాంకర్స్ తో సమావేశం నిర్వహించడం ద్వారా సైబర్ నేరాలు మరియు డిజిటల్ అరెస్టు మొదలైన నేరాలను అరికట్టడం. పోలీసు కమిషనరేట్ పరిదిలోని ప్రతి గ్రామంలోను సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా 100శాతం పర్యవేక్షణ చేపట్టడం వంటి అనేక విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో పోలీసు కమిషనర్ గా నేటికి సంవత్సరకాలం పూర్తి చేసుకున్న సంధర్భంగా ఎన్.టి.ఆర్.పోలీసు కమిషనరేట్ పరిదిలో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు మర్యాధ పూర్వకంగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే బొండా ఉమా



**విజయవాడ సెంట్రల్, జూలై 14 (మనం న్యూస్):** సోమవారం ఉదయం సింగ్ నగర్ వివేకానంద సెంటినరీ ఉన్నత పాఠశాల నందు మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు పుట్టినరోజు వేడుకలు విద్యార్థుల కోలాహలం నడుమ కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో కార్మికులకు నూతన వస్త్రాలు, వేద పండితులకు కూరగాయలు, దివ్యాంగులకు కూరగాయలు, అల్పాహారం, విద్యార్థులకు పుస్తకాలను గోకరాజు గంగరాజు, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ విద్యతోనే ప్రతి ఒక్కరి వికాసం సాధ్యపడుతుందని, మాజీ ఎంపీ, రామకృష్ణ సమితి గౌరవాధ్యక్షులు, ప్రముఖ సంఘ సేవకులు గోకరాజు గంగరాజు గారు వివేకానంద విద్యాసంస్థల ద్వారా వేలాదిమంది చిన్నారులకు నాణ్యమైన విద్య అందటం పట్ల తనకెంతో సంతోషంగా ఉందని. సేవ తత్పరత కలిగిన గొప్ప వ్యక్తి గోకరాజు గంగరాజు గారు అని, రాజకీయ వేత్తగానే కాకుండా వ్యాపార పరంగాను, సేవా పరంగాను ఈ రాష్ట్రంలో ముందు వరుసలో ఉన్న నాయకుడు గోకరాజు గంగరాజు అని, గోకరాజు గంగరాజు నిండు నూరేళ్లు జీవించాలని కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామిని కోరుతున్నట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ పిన్నమ్మరాజు త్రిమూర్తి రాజు, వలివేటి దుర్గాప్రసాద్, అప్పలరాజు, ఎస్ ఎల్ వి. శ్రీనివాస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో రైతులకు ప్రయోజనం

- ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

**హనుమాన్ జంక్షన్, జూలై 14 (మనం న్యూస్)** వైసిపి ప్రభుత్వం అనాలోచితంగా ప్రవేశపెట్టిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వల్ల రైతన్నకి తీరని నష్టం వాటిల్లుతుందని, రైతుల జరగబోయే నష్టాన్ని గమనించిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ చట్టాన్ని రద్దుచేసి రైతులకు మేలు చేసినట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రం బాపులపాడు మండలం కానుమోలు, ఆరుగొలను గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి జరుగుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ఏడాదికాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు. సంక్షేమ పథకాల అమలు తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వల్ల రైతులుకు ఎంతో ప్రయోజనం కలిగిందన్నారు. ప్రభుత్వ రికార్డుల్లో రైతుల భూముల వివరాలు పొరపాటుగానో, గ్రహ పాటుగానో వేరే వారి పేరు నమోదు అయితే దానిని సరిదిద్దుకునే అవకాశం



లేదన్నారు. వైసిపి ప్రభుత్వం రైతుల భూములు లాక్కునేందుకు ఈ విధమైన దుర్మార్గపు చట్టాన్ని ప్రవేశపెట్టిందని ఆరోపించారు. ఈ ఏడాది ముందుగానే సాగునీరు విడుదల చేసి ఖరీఫ్ సీజన్ ను సకాలంలో ప్రారంభించినట్లు తెలిపారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వివరించారు. గ్రామాల్లో అంతర్గత రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి పథకాలతో పాటు సంక్షేమ పథకాలను సమపాళ్లలో అమలు చేస్తూ ప్రజల క్షేమమే ధ్యేయంగా చంద్రబాబు నేతృత్వంలో తమ ప్రభుత్వం పనిచేస్తున్నట్లు చెప్పారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు వివరించారు. నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్న తనకు ప్రజలందరూ సహకరించాలని ఈ సందర్భంగా యార్లగడ్డ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రంగయ్య ప్పారావుపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన తెలుగుదేశం పార్టీ జెండా స్థూపాన్ని యార్లగడ్డ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దయ్యాల రాజేశ్వరరావు, ఆళ్ళ గోపాలకృష్ణ, పుట్టా సురేష్, చిరుమామిళ్ల సూర్యం, డీసీ చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్, నీటి సంఘాల అధ్యక్షులు నల్లిబోయిన గోపాలకృష్ణ, కాటుమల పృద్వి, రాహుల్, పరుచూరి రామకృష్ణ, లింగం శ్రీధర్ పాల్గొన్నారు.

# ప్రజలకు ఎటువంటి సమస్య తలెత్తనివ్వకూడదు

- విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు




**విజయవాడ సెంట్రల్, జూలై 14 (మనం న్యూస్):** ప్రజలకు ఎటువంటి సమస్య తెలుస్తనివ్వకూడదని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ ఎం అన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఈ సోమవారం ప్రధాన కార్యాలయంలో మరియు జోనల్ కార్యాలయాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు ఎప్పుడైతే ఎటువంటి సమస్య తలెత్తనివ్వకుండా అధికారులు అప్రమత్తంగా ఉండు చూసుకోవాలని అన్నారు. ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి ఎవరు ఫిర్యాదు చేశారు వారి దగ్గరికి వెళ్లి సమస్యను అర్థం చేసుకొని ఆ సమస్యకు అర్థవంతమైన పరిష్కారాన్ని చూపించి శాశ్వతంగా సమస్య తలెత్తకుండా ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 17 ఫిర్యాదులు అందగా అందులో పట్టణ ప్రణాళిక సంబంధించినవి 3, ఇంజనీరింగ్ 6, రెవిన్యూ 4, వైద్య ఆరోగ్యం 3, పి ఓ యుసిడి 1 మొత్తం కలిపి 17 ఫిర్యాదులను అందుకున్నారు అధికారులు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్ డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానెట్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె అర్జున్ రావు, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి సృజన, జాయింట్ డైరెక్టర్ అమృత్ డాక్టర్ లత, పర్యవేక్షణ ఇంజనీర్ పి సత్యకుమారి, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు అందజేసిన ఎమ్మెల్యే



**విజయవాడ సెంట్రల్, జూలై 14 (మనం న్యూస్):** సోమవారం ఉదయం సింగ్ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద పేదలకు, తోపుడు బండ్లపై వ్యాపారం చేస్తున్న చిరు వ్యాపారులకు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, బొండా ఉమామహేశ్వరరావు తన సొంత నిధులతో 36 తోపుడు బండ్లను మధురానగర్, కండ్రిక, గాంధీనగర్, దేవి నగర్, తదితర ప్రాంతాలలో రోడ్లు పక్కన చిరు వ్యాపారం చేసుకుంటున్న పేదలందరికీ ఉచితంగా తోపుడు బండ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో పేదలందరికీ వారు ఆర్థికంగా నిలబడేందుకు పూర్తి సహకారం అందిస్తామని, అనేక సంవత్సరాల నుండి నిరుపేదలుగా ఉంటూ వివిధ వీధులలో తోపుడు బండ్లు పెట్టుకుని వ్యాపారాలు చేస్తూ జీవనో సాగిస్తున్నటువంటి వారి అందరికీ ఈరోజు తన సొంత నిధులతో పీ4 పథకం ద్వారా తోపుడుబండ్లను అందించడం జరిగిందని ఆయన అన్నారు. గత ప్రభుత్వ హయాంలో వివిధ ఆంక్షలు పెట్టి రోడ్లు పక్కన చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నటువంటి వారందరూ, గత ప్రభుత్వ వైఎస్సార్సీపీ జగన్ రెడ్డి పాలనలో ఆ ప్రభుత్వ దమన కాండకు గురయి, ప్రతి ఒక్కరూ ఆర్థికంగా చిన్నా భిన్నం అయ్యారని ధ్వజమెత్తారు. ఏడాది క్రితం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్డిఎ ప్రభుత్వం చిరు వ్యాపారస్తులకు బ్యాంకు రుణాలు ఇచ్చి అనేక పథకాల ద్వారా వారికి ఆర్థిక చేయూతను అందిస్తున్నామని తెలిపారు. మొదటిగా పదివేల రూపాయలు, ఆ పదివేల రూపాయల రుణం తీరిస్తే మరొక ఇరవై వేల రూపాయలు ఇస్తారని అన్నారు. ఆ రుణం కూడా తీరిస్తే 50 వేల వరకు రుణం ఇస్తారని పేర్కొన్నారు. ఇలాగా అనేక రకాలుగా గ్యారెంటీ లేకుండా వారి వ్యాపారాన్ని చిరునామాగా చూపిస్తూ వారికి రుణాలు ఇవ్వడమే కాకుండా, రజకులకు ఇస్త్రీ చేసుకునేందుకు బండ్లు,ఇస్త్రీ పెట్టెలు, వివిధ వీధులలో తిరుగుతూ కూరగాయలు అమ్ముకునే వారికి తోపుడుబండ్లు, పలు సెంటర్లలో వివిధ రకాల పండ్లు అమ్ముకునేటువంటి వారికి ఇవ్వటమే కాకుండా వివిధ రూపాలలో ఉన్న ఆకర్స్ కి అందరికీ కూడా సచివాలయాల ద్వారా దరఖాస్తు చేపించుకొని వారికి గుర్తింపు ఇచ్చే విధంగా ఐడెంటి కార్డులు అందజేస్తూ, వారికి నగరపాలక సంస్థ నుండి పోలీసుల నుండి ఇబ్బంది లేకుండా పూర్తిస్థాయిలో సహకరిస్తున్నామని అన్నారు. సెంట్రల్ నియోజకవర్గంలో వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారులు అందరికీ తాను అండగా ఉండటమే కాకుండా వారి వ్యాపారాలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి, వారు ఆర్థికంగా నిలబడడానికి తాను చేయూతను అందించడమే కాకుండా వారి భవిష్యత్తుకు దారి చూపుతానని హామీ ఇచ్చారు.

# ఎల్.ఓ.సీ పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్

**విజయవాడ పశ్చిమ, జూలై 14 (మనం న్యూస్):** ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన ఎల్.ఓ.సి (లెటర్ ఆఫ్ క్రెడిట్) పత్రాలను సోమవారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో కూటమి నేతలతో కలిసి కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. 37వ డివిజన్ వన్ టౌన్ కు చెందిన కే లలిత దేవి ( 55) బ్రెస్ట్ ట్యూమర్ తో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది ఆవిడకు మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలుపగా ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం కోసం దరఖాస్తు చేసుకున్నారు. వారికి రూ 2 లక్షల 25 వేల ఎల్.ఓ.సీ ను ఎన్డీఏ కూటమినేతల తో కలిసి కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ బాధితురాలి కుటుంబ సభ్యులకు అందించారు. అదేవిధంగా 56 వ డివిజన్ పాత రాజరాజేశ్వరి పేటకు కు చెందిన దొన్నపాటి రామక్క గాల్ స్టోన్ సమస్యతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం దరఖాస్తు చేసుకోగా రూ 1 లక్ష 8 వేల ఎల్. ఓ.సీ ను అందజేశారు. త్వరితగతిన ఎల్.ఓ.సి మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరికి బాధితుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక కార్పొరేషన్ డైరెక్టర్ వల్లూరు మధుసూదన రావు, ఎన్డీఏ కూటమి నేతలు పోలిశెట్టి శివ, నున్న కృష్ణ, నాళం ఠాకూర్, రేగళ్ల లక్ష్మణరావు, పచ్చి పులుసు వెంకట శివప్రసాద్, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు సప్పా శ్రీనివాస్, కొల్లి దుర్గారావు, టీ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు .



# ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం అధ్యాపకునికి పి.హెచ్ .డి ప్రధానం



**మైలవరం జులై 14 మనం న్యూస్:** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ( ఐటీ ) విభాగంలో అధ్యాపకులు జి. రాజేంద్ర కి, రాయలసీమ యూనివర్సిటీ లో కంప్యూటర్ సైన్స్ విభాగంలో 'ఆన్ ఇంప్రూవ్డ్ ఆర్టిఫిషల్ నీరల్ ఫుజియ్ సిస్టం ఫ్రేమ్ వర్క్ టూ కంట్రోల్ క్వాలిటీ ప్రిడిక్షన్ ఇన్ సాఫ్ట్వేర్ సిస్టంమ్ ' అనే అంశం పై చేసిన పరిశోధనకు పి.హెచ్.డి ని ప్రధానం చేశారు. ఈ పరిశోధన ప్రొఫెసర్ ఎమ్.బాబు రెడ్డి కృష్ణా యూనివర్సిటీ పర్యవేక్షణలో జరిగింది. ఈ పరిశోధన లో సాఫ్ట్వేర్ లోపాల ముందస్తు గుర్తింపునకు హైబ్రిడ్ న్యూరల్ - ఫజ్జీ మోడల్ను అభివృద్ధిచేశారు. ఈ విధానం ద్వారా అభివృద్ధి దశలోనే లోపాలను గుర్తించి, నాణ్యతను మెరుగుపరచడంతో పాటు వ్యయాన్ని తగ్గించడంలో మరియు వినియోగదారుల సంతృప్తిని పెంపొందించడంలో సహాయపడుతుంది. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ కె.అప్పారావు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగాధిపతి డి.రత్న కిషోర్, తోటి అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు జి. రాజేంద్ర కి అభినందనలు తెలిపారు.

# బాలికోన్నత జూనియర్ కళాశాలలో మెటీరియల్ బహుకరణ

**జగ్గయ్యపేట, జులై 14 (మనం న్యూస్):** జగ్గయ్యపేట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత కళాశాలలో విద్యార్థులకు 15 వేల రూపాయల విలువగల మెటీరియల్ ను ఆర్ఎస్ఎస్ ప్రచారక్ నీలి శెట్టి సత్యనారాయణ అందించారు. పట్టణం లోని బాలికొన్నత జూనియర్ కళాశాల లోని ఏం. పి. సి మరియు బై. పి. సి. చదివేవిద్యార్థినిలకు 15వేల రూపాయలు విలువజేసే మెటీరియల్ ను బహుకరించారు. సోమవారం జూనియర్ కళాశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో నీలి శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సంప్రదాయలను ఈ నాటి తరం కొనసాగించాలని ఉద్బోదించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు కె. హేమా మాదవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.



# నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**ఘంటసాల, జులై 14 (మనం న్యూస్):** ఇళ్ల పరిసరాలలో ఉన్న తొట్లలో, ఖాళీ కొబ్బరి బొండాలలో, టైర్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ పిఎస్.రాజు పేర్కొన్నారు. సోమవారం ఘంటసాల మండల పరిధిలోని పాపవినాశనం గ్రామంలో పలుచోట్ల నిల్వ ఉన్న నీటిని తొలగింపజేసి ప్రజలకు ఆయన అవగాహన కల్పించారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో దోమల వ్యాప్తి నిర్మూలనకు చేపట్టవలసిన చర్యల విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆరోగ్యవంతమైన జీవన విధానానికి ప్రతి ఒక్కరు పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పంచాయతీ ఆధ్వర్యంలో దోమల నిర్మూలనకు ఎబేట్ మందు పరిసరాలను పిచికారి చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అన్వర్ షరీఫ్, శ్రీకాకుళం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



# పేదల అభ్యున్నతి, రాష్ట్ర అభివృద్ధికై చంద్రబాబు అడుగులు

- కొనసాగుతున్న సుపరిపాలనలో తొలి అడుగు
- లంక లితీష్ ఆధ్వర్యంలో 99,100 బూత్ లో ఇంటింటికి ప్రచారం
- సుపరిపాలన తొలి అడుగు లో భాగంగా ఇంటింటికి ప్రచారంలో టీడీపీ నేతలు

**మైలవరం, జులై 14 మనం న్యూస్:** పేదల అభ్యున్నతి, రాష్ట్ర అభివృద్ధికై ముఖ్యమంత్రి చంద్రబాబునాయడు నిరంతరం పనిచేస్తున్నారని నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్ అన్నారు. స్థానిక డైనమిక్ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పెద్ద హరిజనవాడ, రాజాపేట లోని 99,100,బూత్ లలో ఇంటింటికి తిరుగుతూ టీడీపి నాయకులు ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న చేయబోయే సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు నేతలు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పురపాలక సంఘం ఇంజినీరింగ్ వర్కర్ల నిరవధిక సమ్మె



**నందిగామ, జులై 14 (మనం న్యూస్):** నందిగామ పురపాలక సంఘం ఇంజనీరింగ్ వర్కర్లు సోమవారం నుంచి నిరవధిక సమ్మె కు దిగారు. ఈ సందర్భంగా పురపాలక సంఘం కార్యాలయం ఎదుట బిక్షాటన ప్రారంభించారు. పురవీధుల్లో తిరుగుతూ బిక్షాటన చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గోపాల్, ఎస్ఎఫ్ఐ నాయకులు గోపీనాయక్ ఇంజినీరింగ్ వర్కర్ల నాయకులు, ఇంజనీరింగ్ వర్కర్లు పాల్గొన్నారు. జీవో నెంబర్ 36 ప్రకారం రూ. 36 వేల జీతం చెల్లించాలని, కార్మికులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రిటైర్మెంట్ ను 62 సంవత్సరాలకు పెంచాలని, ఇంజనీరింగ్ వర్కర్లు ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రమాద భీమా వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పరిమి రవి, శ్రావణ్ కూమార్, దారేల్లి ఆశోక్, దాసు, బ్రహ్మం, కార్మికులు పాల్గొన్నారు.

# తులసీరత్నం సేవానిరతి చిరస్మరణీయం



- మండలి బుద్ధప్రసాద్

**చల్లపల్లి, జులై 14 (మనం న్యూస్) :** తులసీరత్నం సేవానిరతి చిరస్మరణీయమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. చల్లపల్లి మండలం పురిటిగడ్డ గ్రామంలో ఇటీవల ప్రముఖ సంఘ సేవకురాలు, ఆధ్యాత్మిక సేవా తత్పరురాలు నాదెళ్ల తులసీరత్నం మృతి చెందగా, వారి కుమారుడు, గ్రామ ప్రముఖులు, ఆధ్యాత్మికవేత్త, విశ్రాంత రవాణా శాఖ అధికారి నాదెళ్ల శివరామకృష్ణను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పరామర్శించారు. తులసీరత్నం మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. పురిటిగడ్డలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి ఉదారంగా ముందుకు వచ్చి విలువైన స్థలాన్ని విరాళంగా ఇవ్వటంతో పాటు, ప్రభుత్వ నిధులు మంజూరై నూతన భవనం నిర్మించే వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్వహణకు తన ఇంటిలోనే పీ.హెచ్.సీ నిర్వహణకు అనుమతి ఇచ్చిన తులసీరత్నం సేవలు మరువలేనివి అన్నారు. ఆయన వెంట టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు నాదెండ్ల వెంకట నరసయ్య, ఎంపీటీసీ సభ్యురాలు రాజులపాటి అంకమ్మ, మాజీ ఎంపీటీసీ సభ్యులు దేవభక్తుని గోపాలకృష్ణయ్య, మాజీ సర్పంచ్ పరుచూరి సురేష్, గ్రామ అధ్యక్షుడు కైతేపల్లి శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు.

# సంకటహార చతుర్థి పురస్కరించుకుని దుర్గగుడిలో గణపతి హోమం



**విజయవాడ పశ్చిమ, జూలై 14 (మనం న్యూస్):** మానవులను కష్టాల నుండి గట్టెక్కించేది సంకటహార చతుర్థి ,పూజ . గణపతికి అత్యంత ప్రీతిపాత్రమైన తిధులలో ప్రధానమైనది చవితి. సంకటహార చతుర్థి పూజ ఆచరించడం వలన జాతకములోని సమస్యలు తొలగి,అన్ని పనులలో సంకటములన్నీ తొలగి సఫలత చేకూరుతుందని పురాణోక్తి. ఆది పరాశక్తి, జగన్మాత దుర్గమ్మ వారి సన్నిధిలో వేంచేసిన విఘ్నాధిపతి అయిన గణపతిని సంకట హర చతుర్థి సందర్భంగా సోమవారం ఉదయం భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజ, హోమములను మంత్ర పూర్వకంగా అర్చక స్వాములు జరిపించారు. ఆలయకార్యనిర్వహణాధికారి వి. కె. శీనానాయక్ హోమం, అభిషేకం పూజలలో పాల్గొన్నారు. స్థానాచార్య వి. శివ ప్రసాద్ శర్మ, వేద పండితులు, అర్చకులు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు అనంతరం భక్తులకు ఆశీర్వచనం, ప్రసాదాలను అందజేశారు.

# దోమలు కుక్కలు కోతులు నుండి ప్రజలను కాపాడండి



**విస్సన్నపేట, జూలై 14 (మనం న్యూస్):** విస్సన్నపేట మండల కేంద్రంలో దోమలు, కుక్కలు, కోతుల నుండి ప్రజలను కాపాడాలని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి విస్సంపల్లి నాగరాజు మాట్లాడుతూ విసన్నపేట గ్రామంలో విపరీతంగా పెరిగిన దోమలు ప్రజలపై దండయాత్ర చేస్తున్నాయని, పారిశుద్ధ్యం వలన దోమలు పెరిగి ప్రజలపై దండయాత్ర చేస్తున్నాయని అన్నారు. అలాగే పాఠశాలలు పునఃప్రారంభం అవ్వటం వలన పిల్లలు, పాదచారులు, ద్విచక్ర వాహనదారులు సందు గొందులలో వెళ్లే సమయంలో కుక్కలు వారిని వెంటపడి దాడి చేసే ప్రయత్నం చేస్తున్నాయని తెలిపారు. అలాగే కోతులు కూడా పాఠశాలలో పిల్లల మధ్యాహ్న బోజనాలను పాడు చేస్తున్నాయని అన్నారు. దోమల మందును పిచికారి చేయాలని, అలాగే కుక్కలను, కోతుల్ని కూడా పట్టించి ఊరికి దూరంగా అటవీ వైపు తీసుకెళ్ళు వదిలివేయాలని వారు కోరారు. సోమవారం ప్రజావాణిలో ఎంపీడీవో చిన్నరాట్నాలు, గ్రామపంచాయతీ ఈవో కే హరికృష్ణ కుమార్ లకు సిపిఎం మండల కమిటీ వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం విస్సన్నపేట పట్టణ కార్యదర్శి మేకల జ్ఞానరత్నం మండల కమిటీ సభ్యులు కరెడ్ల ధనలక్ష్మి వినుకొండ రంగారాణి పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో తిరువూరు మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల నిరవధిక సమ్మె




**తిరువూరు, జూలై 14 (మనం న్యూస్):** తిరువూరు మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ కార్మికుల నిరవధిక సమ్మె రెండో రోజుకు చేరింది. సిఐటియు సీనియర్ నాయకులు ఎస్.వి భద్రం మాట్లాడుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు కు గత ఏడు సంవత్సరాలుగా ఒక్క రూపాయి వేతనం కూడా పెరగలేదని కార్మికులు గత రెండు నెలల నుండి వివిధ రూపాల ఆందోళన చేసి మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకు మున్సిపల్ రాష్ట్ర అధికారి సీఎండిని అనేకసార్లు కలిసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. సమ్మెకు తిరువూరు పట్టణంలో ఉన్న అన్ని ప్రజా సంఘాలు అన్ని మద్దతు ప్రకటించాలని వారు కోరారు. ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. షరతులు లేకుండా ఇంజనీరింగ్, పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలన్నారు. కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, వయోపరిమితి 62 ఏళ్ళకు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని కార్మికులు డిమాండ్ చేశారు. గత 17 రోజుల సమ్మె కాలపు ఒప్పందాలకు జీవో అమలు చేయాలని, కార్మికులకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఇంజనీరింగ్ కార్మికులు, పారిశుద్ధ్య రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి వెంకటేశ్వరావు, ఆకుల రవి, పంతంగి శ్రీనివాసరావు, మున్సిపల్ ఇంజనీరింగ్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు షేక్ బాజీ, కందుల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు వాసు, కోశాధికారి షేక్ అబ్దుల్ రఫీ తదితరులు పాల్గొన్నారు..

# పారిశుధ్య నిర్వహణలో సక్రమంగా నిర్వహించాలి

- ప్రజలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తద్దు
- నిరంతరం అధికారులు పర్యవేక్షిస్తుండాలి
- విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు




**విజయవాడ సెంట్రల్, జూలై 14 (మనం న్యూస్):** పారిశుధ్య నిర్వహణలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తుండాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సోమవారం ఉదయం తన పర్యటనలో భాగంగా బందర్ రోడ్డు, బెంజ్ సర్కిల్ నేషనల్ హైవే సర్వీస్ రోడ్, డెంటల్ కాలేజ్ రోడ్డు, ఈఎస్ఐ రోడ్, భగత్ సింగ్ రోడ్, సివిఆర్ ఫ్లైఓవర్, బిఆర్టిఎస్ రోడ్, నూజివీడు రోడ్, గణపతి రావు రోడ్, పిన్నమనేని పాలీ క్లినిక్ రోడ్, పంజా సెంటర్, గులాబీ తోట అన్న కాంటీన్ ప్రాంతాలని పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య నిర్వహణ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉంటూ పెద్ద నిర్వహణలో ఎటువంటి సమస్యలు తెరత్తకుండా చూసుకోవాలని అన్నారు. సైడ్ డ్రైనలలో వ్యర్థాలు పేరుకోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు అనధికార ఫ్లెక్సీలు తొలగించాలని, నిర్మాణ వ్యర్థాలను రోడ్డుపైన ఉంచకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. గులాబీ తోట అన్న క్యాంటీన్ పరిశీలించి, ఎటువంటి లోటుబాట్లు లేకుండా ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేసుకుంటూ ఎటువంటి ఇబ్బందులు ప్రజలకు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉంటూ పర్యవేక్షిస్తుండాలని అధికారులను ఆదేశించారు. పిన్నమనేని పాలిక్ లేని గ్రూప్లో జరుగుతున్న డ్రైన్ పనులను పరిశీలించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వర్షపునీరు రోడ్డుపైన నిలవకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కే షమ్మీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి సామ్రాజ్యం, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈవీఎం గొడౌన్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**మచిలీపట్నం, జూలై 14 (మనం న్యూస్):** కలెక్టరేట్ ప్రాంగణంలోని ఈవీఎం గొడౌన్ ను నెలవారి తనిఖీల్లో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తనిఖీ చేశారు.తొలుత గొడౌన్ సీళ్లను పరిశీలించారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అనంతరం సంబంధిత రికార్డులు పరిశీలించి రికార్డ్ లో సంతకం చేశారు.



# వైసిపి విస్తృత స్థాయి సమావేశం



**విజయవాడ పశ్చిమ, జూలై 14 (మనం న్యూస్):** స్థానిక బ్రాహ్మణ వీధిలోని వైసిపి విజయవాడ పశ్చిమ కార్యాలయంలో 1వ క్లస్టర్ అధ్యక్షులు బోండా నిరీష్ ఆధ్వర్యంలో చంద్రబాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ 1వ క్లస్టర్ విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సమావేసానికి మాజీ మంత్రి, పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కార్పొరేటర్లు మండేపూడి ఛటర్జీ, 1వ క్లస్టర్ వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. తొలుత దివంగత మహానేత డా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పులా మాల వేసి ఘన నివాళులర్పించారు. బాబు మోసాలను, ప్రజలకు ఇచ్చిన బాండ్లు, వైయస్ జగన్ ప్రెస్ మీట్ ని టివిలో చూపించారు. ఇంటింటికి స్కానర్ తో వెళ్లి ప్రజలతో ఆ క్యూ ఆర్ కోడ్ ని స్కాన్ చేపించి కూటమి మోసాలను వివరించాలని కోరుతూ క్యూ ఆర్ కోడ్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి మాట్లాడుతూ చంద్రబాబు గతంలో తప్పుడు హామీలు, తప్పుడు పత్రాలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని, అధికారంలోకి వచ్చిన సంవత్సరం అయినా ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ గడప గడప కు వెళ్లి అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి చెపితే కూటమి నేతలు మాత్రం ఇంటింటికి తిరిగి మోసపూరిత హామీలు అమలు చేస్తామని చెప్పి సంతకాలు చేసి బండ్లు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టారన్నారు. ప్రజల గడప వద్దకు వెళ్లి చంద్రబాబు మేనిఫెస్టో ను గుర్తుకు తెస్తూ ఏర్పాటు చేసిన క్యూ ఆర్ కోడ్ ని స్కాన్ చేపించి చంద్రబాబు ఇచ్చిన హామీలను, బండ్లు గురించి, జగనన్న సంక్షేమ పథకాలు ఎలా ఎగొడుతున్నారో ప్రజలను వివరించి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనీ పార్టీ నేతలకు పిలుపునిచ్చారు.

# దుర్గమ్మ ఆలయంలో నిత్య అన్నదాన పథకానికి 1 లక్షా 20 వేలు విరాళం అందజేత

**విజయవాడ పశ్చిమ, జూలై 14 (మనం న్యూస్):** నవీన్ కుమార్ ఘట్టమనేని వారి తల్లిదండ్రులు ఘట్టమనేని రాజగోపాల్ , రుసూద్ర పేరున రూ. 1 లక్షా 20 వేల రూపాయలను అమ్మవారి నిత్య అన్నదాన పథకమునకు విరాళముగా కార్యనిర్వహణాధికారి చేతికి అందించారు. దాతకు అమ్మవారి దర్శనం, ప్రసాదాలు అందజేశారు.

